క్లుప్తంగా

ఘనంగా బ్రెయిలీ జయంతి


మాట్లాడుతున్న కృష్ణ

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్య నారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. గురువారం కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ బాల్యతనం, అతని గొప్పతనం, తను కనిపెట్టిన లిపి వంటి అంశాలను విద్యార్థులకు వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జీడీ శ్రీనివాసరావు, కె.పార్థసారది, సీహెచ్ వెంకట్రాజు, డి.మన్మదరావు, సీహెచ్ రవికుమార్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్లపై కేసు నమోదు


రేషన్ షాపులో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని రేషన్ షాపులు, ఎండీయూ వాహనాలు తనిఖీలు చేయగా నాలుగు రేషన్ షాపుల్లో, రెండు ఎండీయూ వాహనాల్లో అవకతవకలు ఉన్నట్లు గుర్తించామని విజిలెన్స్ ఎస్సై సిహెచ్ రంజిత్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని రేషన్ షాపులు తనిఖీ చేయగా 46, 52, 56, 58 షాపులు, రెండు ఎండీయూ వెహికల్స్‌పై నిత్యావసర సరుకులు చట్టం కింద ఆరు కేసులు నమోదు చేశామన్నారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ తహసీల్దార్ కన్యాకుమారి, ఏఓ సురేష్, సీఎస్ డీటీ సత్యనారాయణ పాల్గొన్నారు.

విత్తనశుద్ధితో అధిక ప్రయోజనం


బీజామృతంతో విత్తనశుద్ధి చేస్తున్న రైతులు


యలమంచిలి: ప్రకృతి వ్యవసాయంలో ఏ రకమైన పంట సాగు చేసిన ముందుగా బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం ప్రధానమని ప్రకృతి వ్యవసాయ డివిజన్ ఇన్‌చార్జి పి.అప్పారావు అన్నారు. గుంపర్రులో గురువారం నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆవు మూత్రం, ఆవు పేడ, సున్నంతో తయారు చేసిన బీజామృతంతో విత్తనశుద్ధి చేయడం వల్ల పంట కాలంలో భూమి ద్వారా, విత్తనాల ద్వారా వచ్చే చీడ పీడలను సమర్థంగా అరికట్టవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ మండల టీమ్ లీడర్ బి.మురళీకృష్ణ మాట్లాడుతూ భూమి గుల్లబడి సారవంతం కావడానికి, అధిక పంట దిగుబడికి ఉపయోగపడే 14 రకాల బ్యాక్టీరియాలను ఏ విధంగా తయారు చేసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి జి.జ్యోతి, సిబ్బంది జడ్డు లక్ష్మీనారాయణ, బండి లక్ష్మీదుర్గ, కంకటాల శాంతి తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

పాలకొల్లు సెంట్రల్: విద్యార్థులకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నుంచి మంచి తర్ఫీదు ఇవ్వడం వల్ల విద్యార్థుల్లోనూ పట్టుదల పెరుగుతుందని కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహారావు అన్నారు. గురువారం స్థానిక చాంబర్స్ డిగ్రీ అండ్ పిజి కళాశాలకు చెందిన 5 గురు విద్యార్థులు టీసీఎస్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ఏదైనా సాధించాలనే పట్టుదలతో చదువుకునే విద్యార్థులు తప్పనిసరిగా క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విజయం సాధిస్తున్నారన్నారు. టీసీఎస్‌లో ఉద్యోగాలు సాధించిన మజ్జి తేజశ్రీ విద్య, దొంగ మౌనిక శ్రీ, మేక మౌనిక, వందరపు నాగ దివ్యజ్యోతి, కడలి లాలూప్రసాద్‌లను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు, కళాశాల సెక్రటరీ రామరాజు, ట్రెజరర్ జల్లూరి రామలింగేశ్వరరావు, కళాశాల అడ్వైజర్ నందుల సీతారామారావు, ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఎన్‌కేకు పడాల రామారావు స్మారక అవార్డు


ఎన్‌కే నాగేశ్వరరావు

పెనుగొండ: ప్రముఖ కవి, రచయిత, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఎన్‌కే నాగేశ్వరరావుకు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, శతాధిక గ్రంథకర్త పడాల రామారావు శత జయంతి స్మారక అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం ఎన్‌కే నాగేశ్వరరావు పెనుగొండలో విలేకరులతో మాట్లాడుతూ 6న రాజమండ్రిలోని వీరేశలింగం కళాశాలలో కేంద్ర సాహిత్య అకాడమీ, అరసం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగే శతజయంతి సభలో అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు.

వాడవాడలా పింఛన్ల పండుగ

- ఇచ్చిన మాటకు కట్టుబడిన వ్యక్తి జగన్
- చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు: పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి అవ్వతాతలకు పింఛన్ అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. గురువారం స్థానిక పెన్మత్స రంగరాజు ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవ్వతాతలకు, దివ్యాంగులకు, వితంతువులకు పెంచిన సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వానికి, ఇప్పటికి ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు. సంక్షేమ పాలన కావాలంటే మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా అండగా ఉండాలన్నారు. గతంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాలంటే పార్టీ నాయకులను మద్దతు లేనిదే అందేవి కావన్నారు. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రతీ 50 మందికి ఒక వలంటీర్‌ను నియమించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామన్నారు. పిల్లలు పుట్టినప్పటి నుండి చదువు పూర్తయ్యే వరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఈదేశంలో ఏప్రభుత్వం అందించడం లేదన్నారు. ఈ సందర్భంగా మొగల్తూరు మండలంలో మొన్నటి వరకు 10,715 అందిస్తున్న పింఛన్‌లతో పాటు నూతనంగా 221 పింఛన్‌లు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పడవల మేరీ, వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు, కవురు సీతామహలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, ఎంపీటీసీ సభ్యుడు దూసనపూడి జ్యోతి మహేశ్వరి, ఎన్నాబత్తుల ఉషారాణి, కుక్కల సుశీల, మోకా మహలక్ష్మి, అయితం ధనలక్ష్మి, నాయకులు కర్రి ఏసుబాబు, కుక్కల కృష్ణమోహన్, తన్నీడి గిరి, కొత్తపల్లి బాబి తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం పింఛన్ పంపిణీ పండుగలా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల్లోని వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు పాల్గొని కొత్త పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

పెనుగొండలో..

పెనుగొండ: పేదల పొట్టకొట్టడంతో పాటు, ప్రతీ పనిలోనూ అవినీతికి పాల్పడిన అవినీతి పరుడు మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తీవ్రంగా విమర్శించారు. గురువారం పెనుగొండ ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించిన కొత్త పింఛన్లు మంజూరులో పాల్గొన్నారు. పితాని అవినీతికి సాక్ష్యం మాజీ ప్రజా ప్రతినిధులే అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పాలపర్తి సుబ్రహ్మణ్యం, తోలేటి శ్రీను, పెనుగొండ ఉప సర్పంచ్ ఆకొట్టి వరలక్ష్మి చంటి, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, సర్పంచ్‌లు కాసాని విజయలక్ష్మీ, దంపనబోయిన రూప పాల్గొన్నారు.

ఆచంటలో..

ఆచంటలో గురువారం రామేశ్వర స్వామి సత్రంలో కొత్త పింఛన్లును మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ చిల్లే లావణ్య, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, సర్పంచ్‌లు కోట సరోజినీ వెంకటేశ్వరరావు, దిరిశాలవిజయలక్ష్మీ, జక్కంశెట్టి చంటిపాల్గొన్నారు.

అవ్వతాతలకు అండగా జగనన్న పాలన

పోడూరు: రాష్ట్రంలో అవ్వతాతలకు అండగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన అందిస్తున్నారని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కొత్త లబ్ధిదారులకు వైఎస్సార్ పింఛను కానుక రూ.3 వేల నగదు అందజేశారు. ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ అధ్యక్షతన నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజుతో పాటు వైఎస్సార్‌సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి లబ్ధిదారులకు పింఛను సొమ్ము అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, మండల కన్వీనర్‌లు పిల్లి నాగన్న, పితాని చిన్నా, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్, సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్లు పెదపాటి పెద్దిరాజు, పోతుమూడి రామచంద్రరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, మాజీ వైస్ చైర్మన్ చేకూరి సూరిబాబు, కలిదిండి గణపతిరాజు పాల్గొన్నారు.

పాలకొల్లులో...

పాలకొల్లు అర్బన్: అవ్వా తాతలకు పింఛన్ల సొమ్ము దశలవారీగా పెంచుతానని ఇచ్చిన మాట నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో గురువారం వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేసి మాట్లాడారు. రానున్న రోజుల్లో అవ్వాతాతలకు మరింత మేలు చేయడానికి సీఎం జగన్ ఆలోచనలో ఉన్నారని గుడాల గోపి చెప్పారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వార్డు నాయకులు రామాంజుల చినమధు, ససమండ వీరాస్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, పట్టణ జేసీఎస్ కన్వీనర్ మోర్త గిరీష్, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పెచ్చెట్టి కృష్ణాజీ, పార్టీ నాయకులు బాకూరి సత్య నిరంజన్, జోగి వెంకటేశ్వరరావు, నంబూరి శ్రీ గంగా పవన్ పాల్గొన్నారు.

సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం

యలమంచిలి: పింఛన్ల సొమ్ము పెంచడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల జీవితాల్లో నూతన ఉత్సాహం తీసుకువచ్చారని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. అడవిపాలెం గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లతో పాటు పెరిగిన పింఛన్ లబ్ధిదారులకు గురువారం ఆయన పింఛన్ సొమ్ములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్ లబ్ధిదారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు చాటుకున్నారు. పార్టీ గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షుడు తోట రామకృష్ణ అధ్యక్షుడు బుంగా జయరాజు, సచివాలయ కన్వీనర్ బాబూరావు నాయకులు పితాని బోసు, కసింకోట శివ, గుడాల త్రిమూర్తులు, దొంగ సుబ్బారావు, బోనం పరమేశ్వరరావు పాల్గొన్నారు.


పెనుగొండ: కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు


పోడూరు: లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి

అవినీతిపరులు ఎవరో ప్రజలే నిర్ణయిస్తారు


పెనుమంట్రలో పింఛన్లు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: ప్రభుత్వం విద్య, వైద్యం వ్యవసాయం కోసం ఖర్చు చేయడమంటే ప్రతిపక్ష నేతల దృష్టిలో దుబారా ఖర్చుగా కనిపిస్తుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం పెనుమంట్ర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అధ్యక్షతన కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ టీడీపీ నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు మహిళలపై సంస్కార హీనంగా మాట్లాడే మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఇటీవల అవినీతి గురించి మాట్లాడుతున్నారని అవినీతిపరులెవరో మూడు నెలల్లో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. తాను అత్తిలి ఎమ్మెల్యేగా ఉండగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా పెనుమంట్రలో 365 మందికి ఇళ్ల పట్టాలు ఇస్తే టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారుల నుంచి పట్టాలు వెనక్కి తీసుకుని మాజీ మంత్రి పితాని నుంచి పీఏ వరకూ అవినీతి అక్రమాలకు పాల్పడి అర్హత ఉన్న లబ్ధిదారులను దోచుకుతిన్నారని విమర్శించారు. ఈ సందర్భంగా మండలంలో 207 మందికి కొత్తగా మంజూరైన పింఛన్లను ఆయన అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వాసంశెట్టి కిరణ్, ఈది అనిత ప్రవీణ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు గూడూరి దేవేంద్రుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రా రవికుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు దొంగ దుర్గా ప్రసాద్, మండల వ్యవసాయ విభాగం అధ్యక్షుడు కొవ్వూరి నాగమోహన రాజారెడ్డి, సర్పంచ్‌లు తాటిపర్తి ప్రియాంక, ముదునూరి నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు గండి రామారావు, చింతపల్లి మంగాదేవి, మాంద్రు శాంతకుమారి పాల్గొన్నారు.


నరసాపురం రూరల్: లక్ష్మణేశ్వరం సచివాలయంలో పింఛన్ అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


పాలకొల్లు అర్బన్: రాజీవ్‌నగర్ కాలనీలో వృద్ధులకు పింఛన్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

జగనన్నను మళ్లీ సీఎం చేయాలి


కొమ్ముచిక్కాలలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న గుడాల గోపి

పోడూరు: రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపి పిలుపునిచ్చారు. కొమ్ముచిక్కాల గ్రామంలో గురువారం ఆయన ఆధ్వర్యంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి గోపి ఇంటింటికీ పర్యటించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కులమతాలు, పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళిసాగర్, మండల కన్వీనర్ పితాని చిన్నా, గ్రామకమిటీ అధ్యక్షుడు నాగరాజు బాలాజీవర్మ, గుంటూరి చంటి రాజు, వీరవల్లి దుర్గారావు, కలిదిండి గణపతిరాజు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, జిల్లా యూత్ నాయకులు దేవ రాజేష్ పాల్గొన్నారు.

నేడు మార్టేరులో జగనన్న ఆరోగ్య సురక్ష

పెనుమంట్ర: మండలంలో మార్టేరు -2 సచివాలయ పరిధిలో శుక్రవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీఓ పద్మజ గురువారం విలేకరులకు తెలిపారు. ఉదయం 9 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆ సచివాలయం పరిధి లోని ప్రజలంతా వినియోగించుకోవాలని కోరారు.

శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు


తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్న పర్వతారోహకుడు దాసు

పెనుగొండ: ఎవరెస్టును అధిరోహించడానికి సహకరిస్తున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజుకు పర్వతారోహకుడు గోగుల మండ దాసు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం తూర్పుపాలెంలో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి శిఖరాలపై మాజీమంత్రి శ్రీరంగనాథరాజు కీర్తి పతాకాలను మెమోంటోగా తయారు చేసి అందజేసి కృతజ్ఞతలు చెప్పారు. ఇప్పటి వరకూ ఆఫ్రికాలోని కిలిమంజరో, రష్యాలోని ఎల్‌బ్రస్,జమ్మూకాశ్మీర్‌లోని క్లింటర్‌లను అధిరోహించడం జరిగిందన్నారు. ఇటీవలే నెపాన్‌లోని మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంపును అధిరోహించానని వివరించారు. త్వరలోనే ఎవరెస్ట్ అధిరోహణ పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టరు పోతుమూడి రామచంద్రరావు, జేసీఎస్ కన్వీనరు బళ్ల రాజశేఖర్, ఏనుగు పల్లి వర ప్రసాద్, గోగుల మండల రాజు, గోగుల మండల బాల సుదీర్, భూపతి పవన్‌లు పాల్గొన్నారు. అలాగే పోడూరు సమస్యల పరిష్కారానికి సహకరించిన మాజీమంత్రి , వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజును ఘనంగా సత్కరించారు. గురువారం తూర్పుపాలెంలోని పార్టీ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాల్లో సంక్రాంతి శోభ


భోగి దండలకు భోగి పిడకలు సిద్ధం చేసుకుంటున్న చిన్నారులు


హరిదాసుకు బియ్యం దానం చేస్తున్న చిన్నారి

తెల్లవారక ముందే జంగమ దేవర శంఖారావం.. వెలుగు రేఖలు వచ్చేటప్పటికి శ్రీమద్రారమణ గోవిందో హరి అంటూ హరిదాసు నామస్మరణ... వెంటనే డూ.. డూ అంటూ బసవన్నలు సందడితో గ్రామాల్లో సంకాంతి శోభ నెలకొంది. ధనుర్మాసం నెల ప్రారంభంలో నెల పట్టడం తెలుగు సాంప్రదాయంలో ఆనవాయితీగా వస్తుంది. ప్రతి ఇంటి ముందూ రంగురంగుల హరివిల్లులతో ముగ్గులు దర్శనం ఇస్తుంటాయి. దీనికి తోడుగా చిన్నారులు గొబ్బేమ్మలతో సందడి చేస్తూ, భోగిమంటల్లో భోగి దండలు వేయడానికి భోగి పిడకలు సిద్ధం చేసుకుంటూ హడావుడి చేస్తున్నారు. దీంతో పల్లేల్లో ఎటు చూసినా సంక్రాంతి శోభ కనిపిస్తుంది. - పెనుగొండ

విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాలి


శివదేవునిచిక్కాల సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి డి.మహేశ్వరరావు

పాలకొల్లు అర్బన్: అంగన్‌వాడీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న బాలబాలికలకు వారంలో ఒక రోజు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి, డాక్టర్ డి.మహేశ్వరరావు సూచించారు. పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాల సచివాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తశాతం తక్కువ ఉన్న విద్యార్థులకు వారానికి ఒక ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్ మింగించాలని సూచించారు. వారానికి ఒక రోజు నిర్వహించే ఈ కార్యక్రమానికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా పర్యవేక్షించాలన్నారు. తదుపరి నెలలో నిర్వహించే పరీక్షల్లో హిమోగ్లోబిన్ శాతం పెరిగినట్లు గుర్తిస్తే వాటి వివరాలను రికార్డులో నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్, ఆరోగ్యవిస్తరణాధికారి గుడాల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వారిజా లిల్లీకి సావిత్రిబాయి పూలే అవార్డు


సావిత్రిబాయి పూలే ఐకాన్ అవార్డు అందుకుంటున్న వారిజా లిల్లీ

పాలకొల్లు సెంట్రల్: పట్టణానికి చెందిన తోట వారిజ లిల్లీకి సావిత్రిబాయి పూలే అంతర్జాతీయ ఐకాన్ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా లిల్లీ మాట్లాడుతూ హైదరాబాద్ రవీంద్ర భారతిలో సావిత్రి బాయి పూలే ఫౌండేషన్ ఎంబీసీ, డీఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో ఈ అవార్డును అందజేసినట్లు తెలిపారు. పట్టణంలోని డీఎన్నార్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వ్యక్తిత్వ వికాసంపై అధ్యాపకురాలిగా, సామాజిక సేవ చేస్తున్నందుకు తనకు ఈ అవార్డు వచ్చిందని తెలిపారు. అవార్డు రావడంతో సేవలో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. అవార్డు అందుకున్న లిల్లీను పలువురు ప్రముఖులు అభినందించారు.

కోమలి జైన్‌కు అభినందనలు

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు పట్టణానికి చెందిన కోమలి జైన్ ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీసెస్‌కి ఎంపికయ్యారు. దీంతో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు గురువారం కోమలి జైన్ ఇంటికి వెళ్లి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఇండియన్ రైల్వే విభాగంలో ఉన్నతాధికారిగా దేశానికి సేవలందించడంతో పాటు పాలకొల్లు పట్టణానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. గుడాల గోపితో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు సన్నిశెట్టి లీలా భవన్నారాయణ, మామిడి వెంకటేశ్వరరావు (బాబు), నంబూరి గంగా పవన్ తదితరులు కోమలి జైన్ని అభినందించిన వారిలో ఉన్నారు.